వైఎస్ఆర్ కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక వార్త
బుధవారం 01 జూలై 2026

## సింగరాయ స్వామి ఆలయంకు జీర్ణోద్ధరణ



బ్రహ్మంగారి మఠం, జూన్ 30,ప్రభాతవార్త: మండల కేంద్రానికి సమీపంలో వెలసియున్న శ్రీ కొండా సింగరాయ స్వామి ఆలయ పునర్నిర్మానానికి రెండవ తేదీ గురువారం ఆలయ జీర్ణోద్ధరణ పనులకు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు శాంతి పూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కృష్ణయ్య తెలిపారు. శ్రీవారి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మాణపు పనులు చేపట్టడానికి సుమారు 20 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు.శ్రీ కొండా సింగరాయ స్వామి ఆలయానికి భక్తులు వివిధ రూపాలలో సమర్పించిన ఆస్తుల విలువ సుమారు వందల కోట్ల ఆస్తులు ఉన్న శ్రీవారి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించడంపై భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దేవదయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో సిజిఎఫ్ నిధుల ద్వారా రాతి కట్టడంతో స్వామివారి ఆలయ పనులు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

## కురబలకోట రైల్వేస్టేషన్ వద్ద పార్కు ఏర్పాటుకు పరిశీలన

### జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ,సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి



మదనపల్లె, జూన్ 30 ప్రభాతవార్త : అన్నమయ్య జిల్లా రవాణా, నిల్వ వ్యవసాయ ఉత్పత్తుల నిర్వహనకు అనుకూలంగా కురబలకోట రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కు ఏర్పాటు అవకాశాలపై సంబందిత అధికారులతో జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ, సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణిలు పరిశీలన చేశారు. ఇదివరలో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు వివిద ప్రాంతాలను పరిశీలించారు. ప్రస్తుతం కురబలకోట రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతం అనుకూలంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా రైల్వేశాఖ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. రైల్వే స్థలంలో గిడ్డంగులు, లాజిస్టిక్స్ సదుపాయాలు, సివిల్ సప్లై నిల్వ కేంద్రాలు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సదుపాయాలు అభివృద్ధిపై చర్చించారు. దీంతో వ్యవసాయ ఉత్పత్తులు, ధాన్యం నిల్వ, రవాణా వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారుతుందని, దూర ప్రాంతాలపై ఆధారపడాల్సిన అవసరం కూడా తగ్గుతుందని తెలిపారు. అంతేకాకుండా వ్యవసాయ, సివిల్‌సప్లై, గిడ్డంగులు వంటివి అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని జేసి పేర్కొన్నారు. ఈ పరిశీలనలో సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి, తహశీల్దార్ ధనుంజయులు, సివిల్‌సప్లై జిల్లా మేనేజర్, వ్యవసాయశాఖ అధికారులు, రైల్వేశాఖ ప్రతినిధులు, రెవెన్యూఅధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మత్తులో జోగుతున్న యువత

### విచ్చల విడిగా గంజాయి వినియోగం
### పట్టించుకోని పోలీసు యంత్రాంగం



విచ్చల విడిగా గంజాయి సేవించిన దృశ్యాలు

పీలేరు, జూన్ 30, ప్రభాతవార్త: ఎక్కడైనా బహిరంగ ప్రదేశాల్లో యువకులు సరదాల కోసం, అలవాటుగా మద్యం తాగేవారిని పట్టుకుని వేధించడం, అపరాద రుసుములు వేయడం పోలీసులకు పరిపాటిగా మారింది. అదే ప్రాణాంతక గంజాయిని విచ్చల విడిగా వినియోగిస్తూ మత్తుకు బానిసైన వారికి అడ్డుకట్ట వేయాలని మాత్రం ఆలోచించరు. ఇదే అదునుగా భావించిన గంజాయి గ్యాంగ్ రెచ్చిపోతున్నారు. గంజాయి వినియోగానికి సురక్షిత ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని మత్తులో జోగుతున్నారు. ఫలితంగా గంజాయి వినియోగం చాపకింద నీరులా పాకుతోంది. కొందరు యువకులు గంజాయి మత్తుకు బానిసై ఏమి చేస్తున్నారో తెలియని పరిస్థితిలో తూలుతున్నారు. కొన్ని సంఘటనలు పరిశీలిస్తే పీలేరు పట్టణం ఇటీవల రైల్వే గేటు వెంట అర్ధరాత్రి వేళల్లో గంజాయి వినియోగిస్తూ రైలు వస్తున్న విషయాన్ని గుర్తించలేక ఇద్దరు ఇంటర్ విద్యార్థులు మృత్యువాత పడ్డారు. అప్పట్లో పోలీసులు హడావిడి చేసి చేతులు దులుపుకున్నారు. ఆ మధ్య కాలంలో 80 మంది విద్యార్థులు, యువకులను గంజాయి వినియోగిస్తున్నారనే అనుమానంతో పోలీసులు అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇచ్చి పంపి మిన్నకుండిపోయాడు. గుర్రంకొండలో భారీగా గంజాయి స్వాధీనం చేసుకున్న కేసులో జిల్లా పోలీసులు పీలేరులో దాడులు నిర్వహించి 5 మంది యువకులను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు.

**ఎక్కెడెక్కడంటే**

గంజాయి వినియోగాదారులు సురక్షితమైన ప్రాంతాలను ఎంచుకుంటున్నారు. అక్కడ విచ్చల విడిగా ఈ మత్తును ఆవహిస్తూ తూలుతున్నారు. పట్టణ నడిబొడ్డున ఉన్న రైల్వే ట్రాక్ వెంట నిర్మించిన గోడ పరిసర ప్రాంతాలు, శివారు ప్రాంతాలైన రైల్వే స్టేషన్ వెనుక, తిరుపతి మార్గం కంకర ఫ్యాక్టరి బండ, బళ్లారి నాయుడుపేట జాతీయ రహదారి పునరావాస కాలనీ, బండ్ల వంక, కోటపల్లె మలుపు, పాతబస్తీ తదిత ప్రాంతాల్లో యువకులు, మధ్య వయస్కులు గంజాయిని సేవించి మత్తులో తూలుతూ కనబడుతున్నారు. ఇదే ప్రాంతాల్లో గంజాయి వినియోగం ఆనవాళ్లు సుస్పష్టంగా కనబడుతున్నా చర్యలు శూన్యం. లిక్విడ్ ద్రావకాన్ని బాటిళ్లలో నింపి దానికి రెండు రంద్రాలు వేసి హుక్కా తరహాలో గంజాయిని వినియోగిస్తూ మత్తులో తూలుతున్నారు.

**సరఫరా ఎక్కడి నుంచి ..?**

పీలేరు పరిసర ప్రాంతాలకు ఎక్కడ నుంచి గంజాయి సరఫరా అవుతోంది మూలాలు ఎక్కడ ఉన్నాయనే కోణంలో సరైన విచారణ సాగడం లేదు. మూలాలపై పోలీసు దెబ్బ పడితే సరఫరా పూర్తిగా ఆగిపోయే అవకాశమున్నా. ఆదిశగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవడంపైచిత్తశుద్ధి కనపడడం లేదు.

**ఉక్కుపాదంతో అణచివేస్తాం**



పిలేరు పరిసర ప్రాంతాల్లో గంజాయి ఇతర మత్తు పదార్థాలు వినియోగించే వారి ని గుర్తించి కౌన్సిలింగ్ ఇస్తాం. అయినా మారకుంటే ఉక్కు పాదంతో అణిచి వేస్తామని సీఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

..సీఐ వెంకటేశ్వర్లు

## అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని
## భర్తను హత్య చేసిన భార్య



మదనపల్లెక్రైం, జూన్ 30 ప్రభాతవార్త. అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని ప్రియుడుతో కలిసి భర్తను భార్యే హత్యచేసిన అమానవీయ ఘటన మదనపల్లిలో మంగళవారం వెలుగు చూసింది. హత్య కేసులో నిందితుల అరెస్టు వివరాలను జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి మీడియాకు వెల్లడించారు. మండలంలోని నారమాకుల తండాకు చెందిన బుక్కే చిన్న బుడ్డానాయక్ భార్య రమీల(30) అదే ఊరికి చెందిన రెడ్డప్ప నాయక్(40) తో అక్రమ సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న భర్త, భార్యను మందలించడంతో తమ అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న చిన్న బుడ్డానాయక్‌ను వదిలించుకోవాలని రమణమ్మ, రెడ్డెప్ప నాయక్ లు పథకం వేశారు. ఈ నెల18న రాత్రి బుడ్డా నాయక్ నిద్రిస్తున్న సమయంలో రమణమ్మ తన భర్త తలపై రుబ్బు రాయితో గట్టిగా కొట్టడంతో ఆయన స్పృహతప్పాడు. అనంతరం రమణమ్మ ఇచ్చిన సమాచారంతో అక్కడికి చేరుకున్న రెడ్డెప్ప నాయక్, రమీల పక్కింటి వారికి చెందిన హోండా యాక్టివా మోటారుసైకిల్‌పై స్పృహతప్పి ఉన్న చిన్న బుడ్డెన్న నాయక్‌ను మోటారుసైకిల్ మధ్యలో కూర్చోబెట్టుకుని, రమణమ్మ వెనుక కూర్చొని పట్టుకోగా మదనపల్లి రామసముద్రం రోడ్డులోని దండువారిపల్లె సమీపంలో ఉన్న నెల్లూరు శ్రీనాథ్ నాయుడు తోట వద్దకు తీసుకెళ్లారు. అక్కడ రోడ్డు పక్కన పడేసి, ఆయన తలపై, మొహం పై సుత్తి తో గట్టిగా కొట్టి దారుణంగా హత్య చేశారు. ఆపై సాక్ష్యాలను తారుమారు చేసి, ఇదంతా రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారు. ముందుగా రోడ్డు ప్రమాదంగా కేసు నమోదు చేసిన తాలూకా పోలీసులు, సాంకేతిక, ఆధారాల సాయంతో హత్యగా గుర్తించి కేసును మార్పు చేశారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న రెడ్డప్ప నాయక్, రమీల లను మంగళవారం మదనపల్లి పుంగనూరు మెయిన్ రోడ్డులోని వై జంక్షన్ వద్ద అరెస్ట్ చేశారు. అలాగే నేరానికి ఉపయోగించిన హోండా యాక్టివా మోటారుసైకిల్, మూడు సెల్ ఫోన్లు, రుబ్బురోలు రాయి, స్వాధీనం చేసుకున్నట్లు ఏ ఎస్ పి తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన మదనపల్లి వన్ టౌన్ సీఐ రాజారెడ్డి, ఎస్ఐ రహీముల్లా, సిబ్బందిని అభినందించారు.

**రిజిస్టర్డ్ స్థలంలోకి చొరబడి హద్దురాళ్ల ధ్వంసం చేశారు** వార్త.. 2లో

## మదనపల్లిలో భూ వివాదం



మదనపల్లెక్రైం, జూన్ 30 ప్రభాతవార్త. కొందరు వ్యక్తులు తమ స్థలంలో దౌర్జన్యానికి దిగి, గుడిసెలను తగులబెట్టి నష్టం చేకూర్చారని మదనపల్లి మండలం సి.టి.ఎమ్ కొత్తపేట హరిజనవాడకు చెందిన వి. నాగ రత్నమ్మ మదనపల్లి తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి పిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి మండలం సి.టి.ఎమ్ కొత్తపేట హరిజనవాడకు చెందిన వి. నాగ రత్నమ్మకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కింద 1.75 సెంట్ల స్థలాన్ని ఇవ్వడం జరిగింది. కొంతకాలంగా స్థానిక వ్యక్తులు కొందరు ఈ స్థలంపై వివాదం సృష్టిస్తున్నారని, ఈ క్రమంలోనే ఈనెల 26న కుటుంబ సభ్యులందరం అరుణాచలం వెళ్ళిన సమయంలో స్థలంలో ఉన్న గుడిసెను తగలబెట్టేసారన్నారు. దీనివల్ల సుమారు రూ. 1.50 లక్షల నష్టం వాటిల్లిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆ స్థలం చుట్టూ రాత్రికి రాత్రే కంచె వేసి అక్రమంగా ఆక్రమించుకున్నారని నాగ రత్నమ్మ తెలిపారు. ఈ భూమిపై ప్రస్తుతం కోర్టులో వివాదం నడుస్తోందని, న్యాయస్థానం ఖిఇంజక్షన్ ఆర్డర్ఖి ఇచ్చినప్పటికీ, ప్రత్యర్థులు ఆ ఆదేశాలను ఏమాత్రం ఖాతరు చేయకుండా దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బాధితురాలు ఆరోపించారు. అరమడక రమేష్, మడికల కిట్ట, దుమ్ము, కల్యాణి, చక్రి, భార్గవ్, రెడ్డిప్రకాష్ తదితరులు కలిసి ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తమకు జీవనాధారమైన స్థలాన్ని ఆక్రమించుకోవడమే కాకుండా ప్రాణహాని తలపెట్టేలా వ్యవహరిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, న్యాయం చేయాలని ఆమె విన్నవించారు.

### నేడు రాయచోటి నియోజకవర్గంలో పర్యటించనున్న
## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి జూన్ 30 ప్రభాతవార్తా రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం రాయచోటి నియోజకవర్గంలో పర్య టించి పలు ప్రజా,సామాజిక మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొననున్నట్లు మంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి ఓ ప్రకటనలో తెలియజేశారు. మంత్రి పర్యటన షెడ్యూల్‌ఉదయం 08:00 గం.లకు మంత్రి స్వగ్రామం బోడిరెడ్డిగారి పల్లెలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు.ఉదయం 09:00 గం.లకు సంబేపల్లి మండలం,సంబేపల్లి గ్రామం, సంబేపల్లి టౌన్ నందు "పేదలకు సేవలో" కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఉదయం 09:30 గం.లకు సంబేపల్లి మండలం,సంబేపల్లి గ్రామం, సంబేపల్లి టౌన్ లో వెలసిన శ్రీ గుహేశ్వరి సమేత పశుపతినాథ స్వామి దేవస్థానం పునః నిర్మాణము మరియు నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన నున్నా ట్లు తెలిపారు.ఉదయం 11:00 గం.లకు రామాపురం మండలం,చిట్లూరు గ్రామం,పాలన్నగారిపల్లిలో వెలసిన శ్రీ గంగమ్మ దేవత ఆలయం పునఃనిర్మాణానికి, రూ.32 లక్షల సి జి ఎఫ్ నిధులతో మంజూరైన ఆలయ నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తారన్నారు.అనంతరం మంత్రివర్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. కావున పై కార్యక్రమాలలో నియోజకవర్గంలోని టిడిపి ముఖ్య నాయకులు, సంబంధిత అధికారులు,క్లస్టర్, యూనిట్,బూత్ ఇన్చార్జులు, గ్రామ,మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.



**ప్రజాసమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్** వార్త.. 2లో

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ప్రత్యేక వేదిక

### సమస్యల పరిష్కారమే లక్ష్యం జాయింట్ కలెక్టర్




బద్వేల్, జూన్ 30, ప్రభాతవార్త: ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక - ఒక నియోజకవర్గం, ఒక నెల, నాలుగు పర్యటనలు" కార్యక్రమం నాలుగో విడత మంగళవారం బద్వేల్ నియోజకవర్గంలో నిర్వహించారు. బద్వేల్ పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర గ్రాండ్‌లో ఆర్డిఓ చంద్రమోహన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి కడప జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా ముఖ్య అతిథిగా హాజరై ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించారు. అందిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులతో పరిశీలించి, నిర్దేశిత గడువులో పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మొత్తం 87 మంది అర్జీదారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో ..మిగతా 2వ పేజీలో

## నేడు మంత్రి సత్యకుమార్ ప్రొద్దుటూరుకు పర్యటన

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 30, ప్రభాతవార్త : జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఉదయం 9 గంటలకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బొల్లవరంలోని యన్ కన్వెన్షన్ హాలులో జరిగే వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రొద్దుటూరు రానున్నారు. ఈ కార్యక్రమం తర్వాత పప్పుల బట్టి వీధిలో గంగమ్మ తల్లి శిలామయ మూర్తి ప్రతిష్ట కార్యక్రమానికి హాజరవుతారని చివరగా ఒక గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని అమరావతికి ప్రయాణమవుతారని సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటలో తెలిపారు.

## జూలై 3 న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప, జూన్ 30, ప్రభాతవార్త: జిల్లా వాసుల చిరకాల స్వప్నం నెరవేర్చే దిశగా జిల్లా లోని జమ్మల మడుగు మండలం సున్నపు రాళ్ళ వద్ద జూలై 3న స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను విజయ వంతం చేసేందుకు అన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు..మంగళ వారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని పిజిఆర్ఎస్ హాల్ నందు జూలై 03న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పై వివిధ శాఖల అధికారులకు విధుల కేటాయింపు సంబంధిత అంశాలకు సంబంధించి జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్ పి షెల్కే నచికేత్ విశ్వనాథ్,జేసి డా.నిధి మీనా, నగర కమిషనర్ భావన,డి ఆర్ ఓ మల్లికార్జునుడు, ఏ ఎస్ పి ప్రకాష్ బాబులతో కలసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాయల సీమ ప్రజల మరియు జిల్లా వాసుల చిరకాల స్వప్నం నెరవేర్చే దిశగా జిల్లా లోని జమ్మలమడుగు మండలం సున్నపురాళ్ళ వద్ద జూలై 3న స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనుల ప్రారం భోత్సవానికి విచ్చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు కేంద్ర ఉక్కు సహాయ మంత్రి, పలువురు కేంద్ర మంత్రులు ఈ పర్యటన కు విచ్చేయనున్న నేపథ్యంలో జిల్లా పర్యట నను విజయవంతం చేసేందుకు అన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.జూలై 03న పర్యటనలో భాగంగా ముఖ్య మంత్రి గారు తొలుత కన్యతీర్థందేవాలయంను సందర్శించిన అనంతరం స్టీల్ ప్లాంట్ పనులకు ప్రారంభోత్సవం తదుపరి బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొన నున్నారని తెలిపారు.







## గ్రామస్థాయిలోను జనసేన పార్టీ కమిటీలకు రంగం సిద్ధం



వాల్మీకిపురం, జూన్ 30 ప్రభాతవార్త;

జనసేన పార్టీ అభివృద్ధి, విజయం కోసం దశాబ్దకాలంగా కీలకంగా పనిచేసిన వీరమహిళలకు పార్టీ పదవుల్లో సముచిత స్థానం కల్పించనున్నామని జనసేన పార్టీ పీలేరు నియోకవర్గ ఇన్చార్జి బెజవాడ దినేష్ అన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయ సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ సమావేశం అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ త్వరలోనే రాజంపేట పార్లమెంట్ పరిధితో పాటు అసెంబ్లీ, మండల మరియు గ్రామ స్థాయిలో జనసేన పార్టీ కమిటీలను వేసేందుకు రంగం సిద్ధమైందన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కమిటీలను వేయనున్నామన్నారు. ఇందు కోసం రాజంపేట పార్లీమెంట్ కార్యాలయంలో ఐదు రోజుల పాటు జనసేన పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని పార్టీ పదవులపై ఆసక్తి ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు నేరుగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అలాగే పార్టీ కోసం పనిచేసిన వీర మహిళలకు పార్టీ పదవుల్లో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. రాజంపేట పార్టీ కార్యాలయంలో రాజంపేట పార్లమెంటు సమాచార సేకరణ సభ్యులు కల్పరవి, దీపని ప్రభాకర్, మరియు రెడ్డెప్పలు అందుబాటులో ఉంటారని వారిని జనసేన పార్టీ నాయకులు సంప్రదించాలని సూచించారు.

## మాజీ కౌన్సిలర్ కోడిరమణ దాతృత్వం

సొంత నిధులతో వీధి దీపాల ఏర్పాటు

ఎస్‌బీఐ కాలనీకి వెలుగులు



పులివెందుల జూన్ 30, ప్రభాత వార్త :

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ఎస్‌బీఐ కాలనీ తదితర ప్రాంతాల్లో వీధి దీపాల సమస్యను గుర్తించిన మాజీ కౌన్సిలర్ కోడిరమణ తన సొంత నిధులతో కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. నాలుగు రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా 21వ వార్డులోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు పూర్తిగా కాలిపోయాయి. దీంతో రాత్రి వేళల్లో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వీధి దీపాల కొరత కారణంగా వెంటనే సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ కోడిరమణ స్పందించి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా తన సొంత నిధులతో వీధి దీపాలను కొనుగోలు చేసి ఏర్పాటు చేయించారు. దీంతో ఎస్‌బీఐ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో మళ్లీ వెలుగులు నిండాయి.ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని కోడిరమణ తెలిపారు. వీధి దీపాలు ఏర్పాటు చేయడంపై కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు మంత్రి సత్యకుమార్ ప్రొద్దుటూరు పర్యటన

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 30, ప్రభాతవార్త :

జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఉదయం 9 గంటలకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బొల్లవరంలోని యన్ కన్వెన్షన్ హాలులో జరిగే వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రొద్దుటూరు రానున్నారు. ఈ కార్యక్రమం తర్వాత పప్పుల బట్టి వీధిలో గంగమ్మ తల్లి శిలామయ మూర్తి ప్రతిష్ట కార్యక్రమానికి హాజరవుతారని చివరగా ఒక గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని అమరావతికి ప్రయాణమవుతారని సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటలో తెలిపారు.

## రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ గోపాలక్రిష్ణ



మదనపల్లె, జూన్ 30 ప్రభాతవార్త :

ఏపి సీనియర్ సిటిజన్స్ వేల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏలూర్లు జిల్లాలోని ద్వారకా తిరుమలలో రాష్ట్ర ఎన్నికల అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిగాయి. ఈ ఎన్నికల్లో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ముని గోపాల క్రిష్ణను ఏపి సీనియర్ సిజిజన్స్ వేల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్బంగా రాష్ట్ర నాయకులు నారాయణ మూర్తి, పరమేశ్వర్‌రెడ్డి, రామచంద్రరావు, వీరారావు, వెంకటేశ్వర్లు ఉమామహేశ్వర్‌రావు, సాగర్‌లు ఆయనను అభినందించారు. డాక్టర్ మునిగోపాలక్రిష్ణ మాట్లాడుతూ ఏపి ఎన్నికల అధికారికి రాష్ట్ర నాయకులకు తనను ఏపి సీనియర్ సిటిజన్స్ వేల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

## ఓటు మన ఆయుధం నమోదు మన బాధ్యత : మిద్దింటి



చౌడేపల్లి, జూన్ 30, ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో ఓటు మన ఆయుధం నమోదు మనబాధ్యతని వైకాపా రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్‌బాబు అన్నారు. మంగళవారం చౌడేపల్లి పరిధిలోని పొదలపల్లిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ఆయన గ్రామంలో సందర్శించారు. ఈమేరకు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ముఖ్యంగా 18యేళ్ళు నిండిన వారందరూ తప్పని సరిగా ఓటర్లుగా నమోదు చేయించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమన్నారు. అర్హులైన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ సందర్శనలో భాగంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి ఎస్ఐఆర్‌ను గురించి విస్తృత అవగాహన కల్గించారు. ఓటర్ల జాబితా మ్యాపింగ్‌ను నిశితంగా పరిశీలించారు. బిఎల్ఓ విజయకుమార్‌రెడ్డి, బిఎల్ఏలు బాబు, శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

జిల్లా సంయుక్త సిబ్బంది మండలి సమావేశంలో కలెక్టర్ నిశాంత్ కుమార్

మదనపల్లి, జూలై 30, ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌లోని కోర్టు హాల్‌లో మంగళవారం సాయంత్రం జిల్లా సంయుక్త సిబ్బంది మండలి సమావేశం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఐ.ఏ.ఎస్. అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని గుర్తింపు పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తమ శాఖలకు సంబంధించిన సేవా, సంక్షేమ, పరిపాలనా అంశాలతో పాటు ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సంఘాల ప్రతినిధులు తమ డిమాండ్లు, వినతులను సమావేశంలో వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ… ఉద్యోగులు ప్రస్తావించిన ప్రతి అంశాన్ని సానుకూలంగా పరిశీలిస్తామని తెలిపారు. జిల్లాస్థాయిలో పరిష్కరించగల సమస్యలను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పరిష్కారం అవసరమైన డిమాండ్లు, విధానపరమైన అంశాలను సమగ్ర నివేదికతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



# ప్రజాసమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్

వైసీపీ హయాంలో పడకేసిన సమస్యలకు కూటమి ప్రభుత్వంతో పరిష్కారం

ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి



ప్రజా దర్బార్లో సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే

పీలేరు జూన్ 30 ప్రభాతవార్త:

వైసీపీ ప్రభుత్వ హయాంలో పడకేసిన ప్రజా సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రజా దర్బార్ కార్యక్రమాలను చేపట్టిందని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం కలికిరి మండలం నగిరిపల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆయన పాల్గొన్నారు. పలు సమస్యలతో వచ్చిన ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వచ్చిన అర్జీలను పరిశీలించి, అక్కడికక్కడే కొన్ని సమస్యలపై సంబంధిత ఉన్నతాధికారులతో చరవాణిలో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజా దర్బార్‌తో పరిష్కారం ఎమ్మెల్యే కార్యాలయం ప్రజల గడపగా మారింది. సమస్య చెప్పుకునేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే కిషోర్ స్వయంగా భరోసా ఇచ్చారు. అక్కడికక్కడే ఆదేశాలు అర్జీలు తీసుకున్న వెంటనే ఎమ్మెల్యే అధికారులకు ఫోన్. పెన్షన్, ఇళ్ల స్థలాలు, రోడ్ల సమస్యలపై తక్షణ చర్యలకు ఆదేశం. వైసీపీ నిర్లక్ష్యానికి చరమగీతం.. గత ఐదేళ్లుగా పట్టించుకోని సమస్యలకు కూటమి సర్కార్‌లో మోక్షం. ప్రజా దర్బార్‌తో ప్రజల్లో కొత్త ఆశలు. ప్రజల కష్టం తీర్చడమే నా మొదటి బాధ్యత. మీ సమస్య నా సమస్యగా భావించి పరిష్కరించడం తన కర్తవ్యం, ఇది ప్రజల ప్రభుత్వమని అన్నారు. అధికారులు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలి. ఫైళ్లు తిప్పకుండా, సచివాలయాల చుట్టూ తిప్పించుకోకుండా అక్కడికక్కడే పరిష్కారం చూపాలి. లేదంటే చర్యలు తప్పవు. గత ప్రభుత్వం సమస్యలను సృష్టిస్తే, మన కూటమి ప్రభుత్వం పరిష్కారాలు చూపిస్తోంది. ప్రతి పేదవాడి ముఖంలో ఆనందం చూడటమే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ లక్ష్యమని అన్నారు.

## రిజిస్టర్డ్ స్థలంలోకి చొరబడి హద్దురాళ్ల ధ్వంసం చేశారు

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలి



మదనపల్లెక్రైం, జూన్ 30 ప్రభాతవార్త.

తమకు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయిన స్థలంలోకి కొందరు వ్యక్తులు అక్రమంగా చొరబడి, హద్దు రాళ్లను తొలగించి దౌర్జన్యానికి పాల్పడటమే కాకుండా, అడ్డుకున్నందుకు అసభ్య పదజాలంతో దూషించారని జి. సుశీల మదనపల్లి తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి పిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మదనపల్లి మండలం, కొత్తవారిపల్లి గ్రామానికి చెందిన సుశీల కుటుంబం సభ్యులు సర్వే నెంబర్ 2020/బి2 లో గల 1.75 సెంట్ల స్థలాన్ని వ్యవసాయం, నివాస అవసరాల కోసం కొనుగోలు చేశామన్నారు. ఈ స్థలానికి సంబంధించి మదనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెంబర్ 4540/2025 రిజిస్ట్రేషన్ కూడా పూర్తయిందన్నారు. అయితే గత కొన్ని రోజులుగా కొందరు వ్యక్తులు సదరు స్థలంపై కన్నేసి వివాదాలు సృష్టిస్తున్నారన్నారు. జూన్ 28, 2026 ఆదివారం నాడు జి. వెంకటరత్నం, జి. బ్రహ్మానందం, జి. సురేష్, జి. వెంకటేష్, ఎన్. రామయ్యలు మరి కొందరితో కలిసి స్థలంలోకి అక్రమంగా చొరబడి, పాతి ఉన్న హద్దు రాళ్లను, సిమెంట్ దిమ్మెలను బలవంతంగా పీకి అవతల పడేశారన్నారు. ఈ అక్రమాల్ని గమనించిన బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులు వారిని నిలదీయగా తీవ్రమైన అసభ్య పదజాలంతో దూషించారన్నారు. అంతేకాకుండా, గొడవ పెద్దది చేస్తే ప్రాణాలు తీస్తామని, ఇళ్లపై పడి దాడులు చేస్తామని బెదిరించినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. చట్టబద్ధమైన పత్రాలు ఉన్నప్పటికీ, రౌడీల్లా ప్రవర్తిస్తూ తమ స్థలాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్న సదరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సుశీల కోరారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, వారి నుంచి తమ కుటుంబానికి రక్షణకల్పించాలని ఎస్పీకి,పోలీసులకు విన్నవించారు.

## హక్కులపై పట్టు-వివక్షపై వేటు : భూపతి పార్వతి



ప్రసంగిస్తున్న తహశీల్దార్ పార్వతి

చౌడేపల్లి, జూన్ 30 ప్రభాతవార్త

సమాజంలో ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన పౌరహక్కులపై పూర్తి పట్టు సాధించినప్పుడే వివక్షత లేని వైపు పరుగులు తీయొచ్చునని తహశీల్దార్ భూపతి పార్వతి అన్నారు. మంగళవారం మండలంలోని పంచాయితీ కేంద్రం పరికిదొన దళితవాడలో పౌరహక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె మాట్లాడుతూ అంటరానితనం, కులవివక్ష వంటి జాడ్యాలను రూపుమాపడానికి ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్గివుండాలన్నారు. బలహీన వర్గాల రక్షణకు ఈ చట్టాలు ఆయుదాలాంటివన్నారు. చట్టం ముందు అందరూ సమానులేననీ, ఎక్కడైనా ఉల్లంఘన జరిగితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో వివక్షత లేకుండా అందరూ సోదరభావంతో మెలగాలన్నారు. హక్కులతోపాటు సమాజంలో బాధ్యతగా మెలగాలన్నారు. హక్కులు కేవలం చట్టాల్లో ఉంటే సరిపోదనీ, అవి ప్రజల ఆలోచనలు, ఆచరణలో ఉనప్పుడే నిజమైన మార్పు వస్తుందన్నారు. అనంతరం పలు సమస్యలపై సదస్సులో అధికారులకు దృష్టికి తీసుకెళ్ళారు. పరిష్కార దిశగా చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్, ట్రాన్స్‌కో ఎఇఇ శశిధర్, వైద్యాధికారిణి మోనా, పశువైద్యాధికారి పవన్‌కుమార్, వెలుగు ఎపిఎం సుబ్రమణ్యం, ఆర్ఐ భరత్‌కుమార్, ఎంఇఓ కేశవరెడ్డి పలు శాఖలకు చెందిన అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## దేశ రక్షణలో ఐటీబీపీ జవాన్ల సేవలు అమోఘం: ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి

పతేగడ పాలెంలో ఐటీబీపీ సిబ్బంది ఆతిథ్యం స్వీకరించిన పీలేరు ఎమ్మెల్యే



ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

పీలేరు జూన్ 30 ప్రభాతవార్త:

దేశ సరిహద్దుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ రక్షణలో నిమగ్నమైన ఐటీబీపీ జవాన్ల సేవలు అమోఘమని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కొనియాడారు. కలికిరి మండలం పతేగడ గ్రామం పాలెంలో ఉన్న ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్ సిబ్బంది ఆహ్వానం మేరకు మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ఐటీబీపీ క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా సైనిక సిబ్బంది ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మనం ఇక్కడ ప్రశాంతంగా నిద్రపోతున్నామంటే దానికి కారణం మీలాంటి జవాన్లు సరిహద్దుల్లో కుటుంబాలకు దూరంగా, మంచు కొండల్లో, ఎండా వానా లెక్కచేయకుండా కాపలా కాస్తుండడమే. మీ త్యాగం, దేశభక్తి ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సైనికులు దేశానికి వెన్నెముక లాంటివారు. మీ సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడూ కట్టుబడి ఉన్నాయి. కూటమి ప్రభుత్వం తరఫున, పీలేరు ప్రజల తరఫున మీకు ఎల్లవేళలా అండగా ఉంటాం. మీకు ఏ సమస్య వచ్చినా వెంటనే నా దృష్టికి తీసుకురండని హామీ ఇచ్చారు. పతేగడ గడ్డపై మీలాంటి వీరులు ఉండడం మా అదృష్టం. మీరు కోరిన వెంటనే వచ్చి మిమ్మల్ని కలవడం నా బాధ్యతగా భావిస్తున్నాను. మీ ఆతిథ్యానికి, ఆత్మీయతకు నా కృతజ్ఞతలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం జవాన్లతో కలిసి ఎమ్మెల్యే వారి యోగక్షేమాలు, విధి నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటీబీపీ ఉన్నతాధికారులు, సిబ్బంది, స్థానిక టీడీపీ నాయకులు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

### విబిజిరామ్‌జి కార్యక్రమం ప్రారంభోత్సవంలో పాల్గొనండి

సంబేపల్లి, జూన్ 30, ప్రభాతవార్త :

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నేటి నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విబిజి రాంజీ పథకంగా పథకంగా మారుస్తూ తిరుపతి జిల్లాలో జులై 2 తేదీ ప్రారంభోత్సవం చేస్తున్నట్లు ఎంపీడీవో రేవతి ఏపీవో రెడ్డి జవ హర్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాన్ని వీక్షించ నున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సత్యసాయి దివ్య అఖండ జ్యోతి ఊరేగింపు

పీలేరు, జూన్ 30 ప్రభాతవార్త:

సత్యసాయిబాబా పీలేరు భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి దివ్య అఖండ జ్యోతి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పీలేరు. పట్టణంలో భక్తులు భజనలు, సాయి నామ సంకీర్తనలు. వేద ఘోషలు, మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా అంఖడ జ్యోతి ఊరేగింపు చేపట్టారు. మహిళలు. యువత, బాలవికాస్ విద్యార్థులు, సేవాదళ్ సభ్యులు పాల్గొని ఆధ్మాతిక శోభను నింపారు. ఈ కార్యక్రమంలో భజన మండలి కన్వీ క్షర్ ఎన్. పరిప్రసాద్. సభ్యులు బాలసుబ్రమణ్యం, చెంగయ్య. మధు, నరసింహులు, ఆనందాచారి. గురునాథ్, మహిళా విభాగం సేవకులు డాక్టర్ నాగవేణి. షర్మిల, ఉదయశ్రీ. సునంద, స్వప్న, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.



### జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నాం


ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ఈసీఐ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



మదనపల్లి, జూన్ 30, ప్రభాతవార్త :

జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పురోగతిపై మంగళవారం భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ అధ్యక్షతన రాష్ట్రంలోని జిల్లాల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం అమలు, పురోగతి, క్షేత్రస్థాయి చర్యలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు మదనపల్లి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, ఆర్డీఓలు ఏ. శ్రీనివాస్, నారాయణ రెడ్డి, ఎస్‌డీసీ మాధవ కృష్ణారెడ్డి హాజరయ్యారు.వీడియో కాన్ఫరెన్స్‌లో ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో చేపడుతున్న చర్యలు, క్షేత్రస్థాయి పురోగతి, నమోదు మరియు పరిశీలన కార్యక్రమాలపై జిల్లా వారీగా సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ సమీక్షించారు. ఓటరు జాబితాల ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఇంటింటి స్థాయిలో పరిశీలన, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్ల నమోదుకు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి లోపాలు లేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

## జాతీయ గణాంక దినోత్సవవక్తృత్వ పోటీలో కేఎల్ఎం సీఈడబ్ల్యూ ఎంబీఏ విద్యార్థిని ప్రతిభ



కడప, జూన్ 30 ప్రభాతవార్త :

భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ నిర్వహించిన జాతీయ గణాంక దినోత్సవం–2026 కార్యక్రమాలలో భాగంగా, 2026 జూన్ 29న నిర్వహించిన వక్తృత్వ పోటీలలో కేఎల్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్ కళాశాలలో అభ్యసిస్తున్న ద్వితీయ సంవత్సరం ఎంబీఏ విద్యార్థిని షేక్ సాదాఖున్ ప్రతిభ కనబరిచి వక్తృత్వ పోటీలో మొదటి స్థానం పొందారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కె. రాజేశ్వరి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం.వి.రత్నమ్మ, ప్రత్యేక అధికారి ఎస్. కృష్ణా రెడ్డి, ఎంబీఏ విభాగ అధిపతి సి.వి. రమణ మరియు ఇతర విభాగం విభాగాధిపతులు, అధ్యా పకులు వి.నాగ మహేశ్వర్, కె. వేణు గోపాల్ యాదవ్, డి. పావని, డి. ఇంద్రాణి. విద్యార్థిని షేక్ సదాఖున్‌ను అభినందిస్తూ, ఆమె సాధించిన ఈ విజయం కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని పేర్కొన్నారు. భవిష్య త్తులో కూడా మరిన్ని విద్యా, సాహిత్య మరియు జాతీయ స్థాయి పోటీలలో విశిష్ట విజయాలు సాధించాలని ఆకాంక్షించారు కళాశాల సహవిద్యార్థులు మరియు బోధనేతర సిబ్బంది. షేక్. సదాఖున్‌కి అభినందనలు తెలిపారు.

## సర్ ప్రక్రియ గడువును పొడిగించాలి

వైకాపా సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్



మదనపల్లె, జూన్ 30 ప్రభాతవార్త :

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమం గడువును పొడిగించాలని మంగళవారం వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్ తెలిపారు. పట్టణంలోని 21వ వార్డు పరిధిలో 153, 154, 155 పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి ఓటరు జాబితాపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి సర్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఓటరు నమోదు, వివరాల సవరణ, మార్పులు, అభ్యంతరాలకు సంబంధించిన ధరఖాస్తు ఫారాలను ఎలా నింపాలో వివరించారు. నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ధరఖాస్తుల డిజిటైజేషన్ ప్రక్రియ వేగంగా జరగడం లేదని, అర్హులైన ఓటరు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సర్ ప్రక్రియ గడువును మరింత పొడిగించాలని సంబంధిత అధికారులు, ఎన్నికల సంఘాన్ని కోరారు. ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేధావుల పోరం రాష్ట్ర కార్యదర్శి విఎస్.రెడ్డి నాయకులు ఈశ్వర్‌నాయక్, నారాయణస్వామి, బూతు కమిటీ అధ్యక్షులు నవాజ్, నాగమణి, ఇబ్రహీం, బిఎల్ఏలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి

మొదటి పేజీ తరువాయి

ఏ. చంద్రమోహన్ మాట్లాడుతూ, గత మూడు విడతలలో నిర్వహించిన కార్యక్రమాల్లో మొత్తం 672 వినతులు స్వీకరించామని, వాటిలో 65 అర్జీలకు ఇప్పటికే పరిష్కారం చూపగా, మిగిలినవి వివిధ శాఖల్లో పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని అధికారులు పేర్కొన్నారు.


**భూ కబ్జాలపై చర్యలు చేపట్టాలంటూ జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం**



నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు రోజు రోజుకూ పెరుగు తున్నాయని, రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు ట్రై చేసినా వాటిని తొలగించి మరీ కబ్జాలు కొనసాగుతున్నాయని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్య దర్శి బందెల ఓబయ్య, జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్. చంద్రశేఖర్ ఆరోపించారు. భూ సమస్యల పరిష్కార వేదికకు హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనాకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య, బి. అనిల్, నాయకులు రామరాజు, కె. బాబు, విజయరావు, నారాయణ, గంటా మహబూబ్ భాష, సుబ్రహ్మణ్యం, చంద్రపాల్, ఈశ్వర్, రమణ, బాలకృష్ణ, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోప్తకంగా శ్రీ గృహేశ్వరి పశుపతి నాథ నూతన ఆలయ ప్రతిష్ట మహోత్సవం

హాజరు కానున్న రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి



సంబేపల్లి, జూన్ 30, ప్రభాతవార్త :

సంబేపల్లి మండల కేంద్రంలో రూ 97.60 లక్షలతోనూతనంగా నిర్మించిన శ్రీ గృహేశ్వరి పశుపతి నాద ఆలయ ప్రారంభోత్సవం కార్యక్రమం నేటి నుంచి మూడు రోజులపాటు వేద పండితులతో శాస్రోప్తకంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో యాగశాలను ఏర్పాటు చేశారు. నూతన ఆలయ ప్రారంభోత్సవంతో పాటు నూతన విగ్రహ ప్రతి ష్ట మహోత్సవ కార్యక్రమం న్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలియ జేశారు మూడు రోజులపాటు కన్నుల పండుగగా జరిగే ఈ కార్యక్రమంలో విశేషంగా భక్తులు పాల్గొని స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలను విజయ వంతం చేయాలని కోరారు. అతి పురాతన శైవ క్షేత్రాలలో ఇది ఒకటి కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి అనుకుని ఉండడంతో ప్రతిరోజు భక్తులు ఇక్కడ విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం విశేషం హాజరుకానున్న మంత్రి మండిపల్లి శ్రీ గృహేశ్వరీ పశుపతి నాథ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నేడు బుధవారం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి హాజరు కానున్నారు ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలియజేశారు మహోత్తర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

### అండర్ 16 బాలుర మల్టీ డే క్రికెట్ అంతర్ జిల్లాల పోటీలు

వాల్మీకిపురం, జూన్ 30 ప్రభాతవార్త :

ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సీడీసీఏ జీవీఎస్సీఎస్ క్రీడామైదానంలో ఏసీఏ సౌత్ జోన్ అండర్16 బాలుర మల్టీడే క్రికెట్ అంతర్ జిల్లాల పోటీలు హోరాహోరిగా సాగుతున్నాయి మంగళవారం గ్రౌండ్1 క్రీడా మైదానంలో చిత్తూరు, కడప క్రికెట్ టీంలు తలపడ్డాయి టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కడప జట్టు 71.5 ఓవర్లలో 279 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్కు దిగిన చిత్తూరు జట్టు 18 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 43 పరుగులు చేసి ఆటను కొనసాగిస్తుంది. చిత్తూరుజట్టుకు చెందిన రైట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ జయప్రకాశ్ 93 పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు తీసుకుని జట్టులో తన ప్రతిభను చాటాడు. అలాగే గ్రౌండ్2 లో అనంతపురం, కర్నూలు జిల్లా క్రికెట్ జట్లు తలపడ్డాయి. తొలత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అనంతపురం జట్టు 90 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 328 పరుగులు చేసి ఆటను కొనసాగిస్తుంది. అనంతపురం జట్టుకు చెందిన బ్యాట్స్మెన్ ఆదినారాయణరెడ్డి 211 బంతులను ఆడి 110 పరుగులు చేసి అజేయంగా సెంచరీ చేసి తన ఆటను కొసాగిస్తున్నాడు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీధర్ కుమార్, ఉమ్మడి చిత్తూరు జిల్లా చీఫ్ కోచ్ సునీల్ కుమార్, కర్నూలు, అనంతపురం జిల్లాల క్రికెట్ కోచ్లు ప్రసన్న కుమార్, షోయబ్లు, కడప కోచ్లు, సౌతాన్ సెలెక్టర్లు జవహర్ బాషా, హరీష్, రెడ్డి గిరీష్లు, సీనియర్ క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



**ఎడ్యుకేషన్ జూన్ 30 ప్రభాతవార్త :**
విద్యా రంగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కడప కలెక్టరేట్‌లో డీఆర్‌ఓ మల్లికార్జునుడుకు యూటీఎఫ్ జిల్లా శాఖ వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్, ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ 2025లో బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, రేషనలైజేషన్ కటాఫ్ తేదీని జూన్ 30కి పొడిగించాలని డిమాండ్ చేశారు. జీవో 45 లోపాలను సవరించాలని, 2010కి ముందున్న వారికి టెట్ మినహాయింపు ఇవ్వాలని కోరారు. అలాగే కేజీబీవీ, సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ సిబ్బందికి టైం స్కేల్ వర్తింపజేయడంతో పాటు.. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మెడికల్, సరెండర్ లీవ్ బిల్లులు, డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, 12వ పీఆర్సీ నియమించి 29 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని డీఆర్‌ఓ సానుకూలంగా స్పందించారు.

## నీటి పొదుపే లక్ష్యం ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం



**మదనపల్లి, జూన్ 30 ప్రభాతవార్త**
ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో వ్యవసాయ, అనుబంధ శాఖలు ముందస్తు కార్యాచరణతో అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం మదనపల్లె కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వ్యవసాయ, ఉద్యాన, సెరికల్చర్, మైక్రో ఇరిగేషన్, మార్కెటింగ్, ఫిషరీస్, పశుసంవర్ధక తదితర ప్రైమరీ సెక్టార్ శాఖల అధికారులతో కలెక్టర్ నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నందున కరువు నివారణ, ఉపశమన చర్యలను ఇప్పటి నుంచే చేపట్టాలని సూచించారు. అధిక నీటి అవసరమయ్యే వరి సాగుకు బదులుగా స్థానిక పరిస్థితులకు అనుకూలమైన ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు సాగు ఖర్చులు తగ్గుతాయని పేర్కొన్నారు.ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామ స్థాయిలో మరింత విస్తరించేందుకు రైతులకు నిరంతర శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మామిడి తోటల్లో హరిత ఎరువు, ఉలవ వంటి అంతర పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు.మామిడి పంటకు ప్రకటించిన కనీస మద్దతు ధర అమలుతో పాటు మార్కెట్‌కు వస్తున్న దిగుబడులపై పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. టమోటాతో పాటు అన్ని పంటలకు క్రాప్ బుకింగ్ ప్రక్రియను పూర్తి చేసి రైతుల వివరాలు నమోదు చేయాలన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు పశుగ్రాస అవసరాలను నిరంతరం అంచనా వేసి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు నాణ్యమైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ, డీపీఎం వెంకట్ మోహన్, ఏపీఎంఐపీ ప్రసన్న లక్ష్మి, మైక్రో ఇరిగేషన్, మార్కెటింగ్, కోఆపరేటివ్, ఫిషరీస్, పశుసంవర్ధక శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సంజీవరాయ స్వామికి కళాశాభిషేకం



**రాజుపాలెం, జూన్ 30, ప్రభాతవార్త.**
మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో గల శ్రీ సంజీవరాయ స్వామి మూలవిరాట్ విగ్రహమునకు మంగళవారం వేద పండితుల మంత్రోచ్ఛారణతో మంగళ వాయిద్యాలతో మహిళా భక్తులు కుందూ నది జలంను కలశం లతో శోభాయాత్ర నిర్వహించి ప్రత్యేక పూజలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ జి.ఎల్ నారాయణరెడ్డి, ఈఓ.వెంకటరమణలు ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కలశాభిషేకం శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో ముత్తైదు మహిళా భక్తులు కాషాయ వస్త్రం ధరించి కలశంతో తెచ్చిన నదీ జలాలను స్వామివారికి వేద పండితులు అభిషేకం నిర్వహించి శుద్ధి కార్యక్రమం చేశారు. మహా కుంభమునకు ప్రత్యేక పూజలు తో పాటు హోమము, మంత్ర కలశ పూజలు మంగళహారతులు తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తముగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో రామ సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గంగమ్మ జాతర

**పీలేరు, జూన్ 30 ప్రభాతవార్త:**
తలపుల పంచాయతీ అబ్బిరెడ్డిగారిపల్లెలో సోమ, మంగళవారాల్లో తిరుపతి గంగమ్మ జాతర ఘనంగా జరిగింది ఆదివారం జాతరను పురస్కరించుకుని పోతురాజును గ్రామంలో ఊరేగింపు చేశారు. సోమవారం రాత్రి ఆలయం వద్ద భజనలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. మంగళవారం ఉదయం దేవత ఎదుట ఆసాది కథ వినిపించారు. గ్రామస్తులు దేవతకు పొట్టేళ్లు, కోళ్లు సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. ఆలయం ప్రాంగణంలో భక్తాదులకు మాంసంతో విందు భోజనాలు ఏర్పాటు చేశారు. తలపుల మేళ్లచెరువు, గానుగచింత, పీలేరు, బెంగళూరు, తిరుపతి నుంచి భక్తాదులు వచ్చి తిరుపతి గంగమ్మను దర్శించుకున్నారు సతీష్ నాయుడు, రెడ్డెప్ప నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి నాయకులు సీవీ రెడ్డి, మదనమోహన్నాయుడు, వెంకట్రమణ, హరినాయుడు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో భవాని మస్తాన్ పీరు మహోత్సవం






**పులివెందుల, జూన్ 30, ప్రభాతవార్త :**
పట్టణంలోని అంకాలమ్మ పేటలో కొలువై ఉన్న భవాని మస్తాన్ పీరు మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతోంది. సోమవారం రాత్రి నుంచి స్వామివారి చావిడి వద్ద పానకాలు తీసుకొచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం గుండం తవ్విన అనంతరం కొంగనపల్లి కుటుంబ సభ్యులు భక్తి భావంతో షేరా అందజేశారు. డప్పు వాయిద్యాల నడుమ షేరాను తీసుకుని ఊరేగింపుగా చావిడి వద్దకు చేరుకున్న కుటుంబ సభ్యులు భవాని మస్తాన్ స్వామివారికి షేరాను సమర్పించారు. అనంతరం స్వామివారికి పూలమాలలు సమర్పించి, చక్కెర చదింపులు అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భవాని మస్తాన్ స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. కర్నూలు ప్రాంతం నుంచి వచ్చిన డ్రమ్స్ కళాకారుల వాయిద్యాలు, తప్పెట వాయిద్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. స్వామివారి ఊరేగింపులో కోలాట ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఊరేగింపు సమయంలో స్వామివారిని ఎత్తుకునేం దుకు భక్తులు పోటీపడ్డారు. భక్తులు నృత్యాలు చేస్తూ, గంధం చల్లుకుంటూ స్వామివారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఇంటింటా భక్తులు చక్కెర చదింపులు చేయించుకుని స్వామివారి ఆశీస్సులు కోరుకున్నారు. భవాని మస్తాన్ పీరు మహోత్సవానికి పలువురు రాజకీయ నాయకులు, అధికారులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భవాని పీరు కమిటీ సభ్యులు, భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన రైతులకు జమ కాని
## పీఎం కిసాన్ నిధులు విడుదల చేయాలి



**మైదుకూరు, జూన్ 30, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పీఎం కిసాన్ 23వ విడత నిధులు అర్హత ఉన్న రైతుల ఖాతాల్లో జమ కాకపోవడంపై విచారణ చేపట్టి, బాధిత రైతులకు వెంటనే న్యాయం చేయాలని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ డిమాండ్ చేశారు.మంగళవారం మైదుకూరు పట్టణంలోని కడప రోడ్డులో ఉన్న మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి శివశంకర్ రెడ్డిని రైతు నాయకులు, రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏవి. రమణ మాట్లాడుతూ, జూన్ 20న కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పీఎం కిసాన్ 23వ విడత నిధులు మండలంలోని పలువురు అర్హులైన రైతుల ఖాతాల్లో జమ కాలేదన్నారు. మండల స్థాయిలో అధికారుల నిరక్ష్యం కారణంగా అర్హులైన రైతులు ప్రభుత్వ సాయానికి దూరమయ్యారని పేర్కొన్నారు. అర్హత కలిగిన రైతుల వివరాలను వెంటనే పరిశీలించి, నిధులు అందని రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ సాయాన్ని జమ చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి మైదుకూరు మండల కార్యదర్శి తిరువయిపాటి నరసింహులు, సమరసత నేత దేవిశెట్టి సుబ్రహ్మణ్యం, రైతులు దాశరెడ్డి సుబ్బరాయుడు, పేట పెద్ద రామన్న తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఆంజనేయస్వామి తిరుణాల



**సుండుపల్లి, జూన్ 30, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామంలోని బహుదా నది ఒడ్డున వెలసిన శ్రీ ఆంజనేయస్వామి తిరుణాళ్ల చివరి రోజు అంగరంగ వైభవంగా, కోలాహలంగా నిర్వహించబడింది. తిరుణాళ్ల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు చాందిని బండ్లు కట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. అలాగే దాతలు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి సేవలందించారు. తిరుణాళ్ల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ సురేష్ రెడ్డి, ఎస్ఐ ఎస్‌కేఎం హుస్సేన్‌ఆ ధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సేంద్రియ వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన

**ఎకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్ 2026లో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం సందర్శన**

**పీలేరు, జూన్ 30 ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్2026 కార్యక్రమంలో భాగంగా కలికిరి ఇందిరమ్మ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (టి. చదివేవాండ్లపల్లి) 9వ తరగతి విద్యార్థులు కలికిరి కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ మరియు హెడ్ డాక్టర్ కె. మంజుల విద్యార్థులకు కేంద్రం ద్వారా రైతులు, మహిళలు, గ్రామీణ యువతకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు, సేంద్రీయ వ్యవసాయం, సుస్థిర వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. వానపాముల ఎరువు తయారీ విధానం, అందులో ఉండే స్థూల, సూక్ష్మ పోషకాలు, వివిధ పంటల్లో వాటి వినియోగం గురించి ఆమె వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రంలో వరి సాగులో పశువుల ఎరువు, అజోస్పిరిల్లం, పీఎస్‌బీ, కేఎస్‌బీ వంటి జీవన ఎరువులను వినియోగించి నాణ్యమైన దిగుబడులు సాధించినట్లు తెలిపారు. ఈ సేంద్రియ సాగు విధానాలను జిల్లాలోని రైతులు అనుసరించి లాభాలు పొందేలా కెవికే శాస్త్రవేత్తలు వివిధ శిక్షణా కార్యక్రమాల ద్వారా మార్గదర్శనం చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం శాస్త్రవేత్తలు వర్మీ కంపోస్ట్ యూనిట్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్, షేడ్ నెట్, అజోల్లా యూనిట్, కస్టమ్ హైరింగ్ సెంటర్, సాయిల్ టెస్టింగ్ ల్యాబొరేటరీలను విద్యార్థులకు చూపించి వాటి ఉపయోగాలను వివరించారు. గైడ్ టీచర్ జానం సుజాత మాట్లాడుతూ, విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, సేంద్రియ వ్యవసాయం, ప్రకృతి వనరుల సంరక్షణపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సబ్జెక్ట్ మ్యాటర్ స్పెషలిస్టులు డాక్టర్ కె. మాధురి, డాక్టర్ వై. పీరు సాహెబ్, ఎస్. సోమశేఖర్ బాబు, సి. శరత్ కుమార్ రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ రమణతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## 170 టన్నుల యూరియ రాక



**దువ్వూరు, జూన్ 30, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వివిధ రైతు సేవా కేంద్రాలకు, ప్రైవేటు డీలర్లకు సుమారు 170 టన్నులు యూరియా వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి తెలిపారు. దువ్వూరు, అన్నపుసాత్ర పల్లె, ఇడమడక, కానగూడూరు, కృష్ణంపల్లె తదితర రైతు సేవా కేంద్రాలకు 60 టన్నులు చొప్పున అలాగే దువ్వూరులోని ప్రైవేట్ డీలర్లకు 30 టన్నుల యూరియా వచ్చిందన్నారు. దీనిని ప్రత్యేకమైన యాప్ ద్వారా మాత్రమే పంపిణీ చేస్తారన్నారు. యూరియా, డిఏపి ఈ రెండు రకాల ఎరువులు ఏపీ యాప్ ద్వారా పంపిణీ చేస్తారని, రైతుకు కేటాయించిన డిఏపి, యూరియాను 3 దఫాలుగా అందజేస్తారన్నారు. యాప్ లో నమోదైన విధంగా ఒకటవ సారి రెండవసారి 1వ సారి, 2వ సారి, 3వ సారి డీఏపీ, యూరియా అందుతుంది అన్నారు. ఈ విషయంలో ఎటువంటి పొరపాట్లు జరగవని, రైతుకు అవసరమైన యూరియా మాత్రమే లభిస్తుంది అన్నారు. మిగతా రసానిక ఎరువుల కొనుగోలులో ఎటువంటి నిబంధనలు లేవన్నారు. యూరియా కావలసిన రైతులు యాప్ ద్వారానే రైతు సేవా కేంద్రాల్లో పొందాలని తెలిపారు.

## ఎన్యూమరేషన్ ఫారంలు
## డిజిటైజేషన్ ప్రకియను పూర్తి చేయండి

**జూలై 4,5వ తేదీలలో ప్రత్యేక క్యాంపుల నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**కడప, జూన్, 30 ప్రభాతవార్త**
ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ 2026 కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారంలు డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళ వారం రాత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా తో కలిసి "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" పై ఆర్‌డిఓలు, తహసీల్దార్, బిఎల్‌ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలను పకడ్బందీగా, పారదర్శకంగా మరియుకచ్చితంగా తయారు చేయడానికి చేపట్టే "ప్రత్యేక సమగ్ర సవరణ" కార్యక్రమం లో భాగంగా బిఎల్‌ఓ ప్రతి ఇంటికి వెళ్లి,ఆ ఇంట్లో నివసించే అర్హులైన ఓటర్ల వివరాలను సేకరించి, ఫారం లను డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. బిఎల్‌ఓలు సెలవులో ఉన్న వారి స్థానం లో కొత్తవారిని బిఎల్‌ఓగా నియామకం చేయాలని, ఏఈఆర్‌ఓలు వారి పరిధిలో జరుగుతున్న ఈ ప్రక్రియపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ సర్వేలో భాగంగా ఓటర్ల కు ఇవ్వవలసిన ఫారం లను అందజేసే ప్రక్రియ 100% పూర్తి చేయాలని ఆదేశించారు..జూలై 4,5వ తేదీలు శని, ఆదివారాలు ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. బిఎల్‌ఓలు ఈ అంశం ను ప్రాధాన్యత గా తీసుకొని పని చేయాలని, ఏఈఆర్‌వోలు వారికి అవసరమైన అవగాహన పెంచాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఓ మల్లికార్జునుడు, ఆర్‌డిఓలు, తహసీల్దార్ లు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

## పాత పద్ధతిలోనే ఎరువులు సరఫరా చేయాలి : తులసిరెడ్డి

**వేంపల్లె జూన్ 30 ప్రభాతవార్త**
రైతులకు అవసరమైన ఎరువుల నమోదుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ యాప్ పద్ధతిని ఉప సంహరించుకుని, పాత పద్ధతిలోనే ఎరువులు సరఫరా చేయాలని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మంగళవారం రైతులతో కలిసి ఎరువుల సరఫరా కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ఎరువులు సంఫరాకు సంబంధించి ఒక యాప్ తెచ్చిందన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని, పొలాల్లో ఉండాల్సిన రైతులు రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ ఎరువుల దుకాణాల చుట్టూ ఎరువుల కోసం ప్రదక్షిణాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. యాప్‌లో అనేక సాంకేతిక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, సర్వర్ డౌన్ అయిపోతుందని, రైతులు లబోదిబో అంటున్నారన్నారు. దీనికి తోడు కౌలు రైతులకు ఎరువులు లభించక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో రైతులు వ్యవసాయం చేసే పరిస్థితి ఉండదని, వ్యవసాయ ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందన్నారు. అలాగే పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, ధృవకుమార్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## నేడు పెన్షన్లు పంపిణీ

**దువ్వూరు, జూన్ 30, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో బుధవారం పెన్షన్లు పంపిణీ చేస్తారని ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలో 7026 మంది లబ్ధిదారులు ఉన్నారని వీరికి 3 కోట్ల 6 లక్షలు డబ్బులు విడుదల చేశారన్నారు. బుధవారం ఉదయం 7గంటల నుండి వివిధ సచివాలయాల సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లు అందజేస్తారని, లబ్ధిదారులందరూ ఇళ్ల వద్దనే ఉండి పెన్షన్ డబ్బులు తీసుకోవాలన్నారు. పింఛన్ల పంపిణీకి గాను సుమారు 140 మంది సిబ్బందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు.

## పని చేయకపోతే సెలవు పెట్టి వెళ్లిపోండి

**అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సూర్యనారాయణరెడ్డి**

**బద్వేలు, జూన్ 30, ప్రభాత వార్త**
గోపవరం మండలంలో జరుగుతున్న భూ ఆక్రమణలు, సమ్యలపై అధికారులు స్పందించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అధికారుల తీరుపె డిసీసీబీ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి అగ్రహం వ్యక్తంచేశారు. మడకలవారిపల్లె, పంచాయతీలో భూ సమస్యలను పరిష్కరించడంలో వీఆర్వో ప్రజలను ఇబ్బంది. పెడుతున్నట్లు తెలిసిందని సమస్యలు పరిష్కరించకపోతే చర్యలు తప్పవన్నారు. ఆరవ డిప్యూటి తహశీల్దారు, తహశీల్దార్ల పని తీరు సరిగా లేదని, ప్రజల నుంచి ఫిర్యాదులు అధికంగా వస్తున్నా పట్టించుకోవడంలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిచేయకపోతే సెలవు పెట్టి వెళ్లిపోవాలని ఇలా ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఇప్పటికే గోపవరంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు బయటకు వస్తున్నాయని, రికార్డులు తారుమారుచేయడం, ఒకరి భూములు మరొకరిపేరుతో ఎక్కించడం ప్రజలు సమస్యలపై వస్తే పట్టించుకోకపోవడ ఇలా అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటి పరిష్కారం కోసం ఫోన్లు చేసినా ఎత్తలేని స్తితిలో ఉన్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా మీకు పనిభారం ఎక్కువైతే సెలవు పెట్టి వెళ్లిపోవాలని హెచ్చరించారు.



## 2026, 27 జిల్లా
## వార్షిక రుణ ప్రణాళిక విడుదల

**కడప, జూన్, 30 ప్రభాతవార్త**
వైఎస్ఆర్ కడప జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2026, 27లో మొత్తం రూ.30,610 కోట్ల రుణ లక్ష్యాన్ని నిర్దేశించగా ఇందు లో ప్రాధాన్యతా రంగానికి రూ.23,744 కోట్లు కేటాయించగా,ప్రాధాన్యతేతర రంగానికి రూ.6,867 కోట్లు కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని బోర్డు నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, డిఆర్‌ఓ మల్లికార్జునుడు,ఎల్ డి ఎం జనార్ధనం,నాబార్డు డిడిఎం విజయ విహారి,కడప ఆర్ డి ఓ మురళీ తో కలిసి 2026, 27 జిల్లా వార్షిక రుణ ప్రణాళిక ను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లా వార్షిక రుణ ప్రణాళిక లో భాగంగా వ్యవసాయ రంగానికి అత్యధికంగా రూ.18,816 కోట్లు కేటాయించగా,ఇందు లో పంట రుణాలకు రూ.11,630 కోట్లు, వ్యవసాయ టర్మ్ లోన్లకు రూ.6,168 కోట్లు, అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలకు రూ.952 కోట్లు మరియు వ్యవసాయ మౌలిక వసతులకు రూ.66 కోట్లు ప్రతిపాదించామని తెలిపారు.వ్యవసాయేతర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి రూ.4,088 కోట్లు కేటాయించారు. అదనంగా విద్యా రుణాలకు రూ.115 కోట్లు, గృహ రుణాలకు రూ.220 కోట్లు, సామాజిక మౌలిక వసతులకు రూ.10 కోట్లు, పునరుత్పాదక ఇంధన రంగానికి రూ.46 కోట్లు మరియు ఇతర ప్రాధాన్యతా రంగాలకు రూ.447 కోట్లు కేటాయించామనన్నారు. ఈ వార్షిక రుణ ప్రణాళిక ద్వారా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, పారిశ్రామికాభివృద్ధి మరియు సమగ్ర ఆర్థికాభివృద్ధికి అవసరమైన పరపతి అందించేందుకు బ్యాంకులు చర్యలు చేపట్టనున్నాయన్నారు..



## పదోన్నతిపై మండల సర్వేయర్‌కు సన్మానం

**ముద్దనూరు, జూన్ 30 (ప్రభాతవార్త):**
మండలంలో డిప్యూటేషన్‌పై మండల సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న పట్నం లక్ష్మీనారాయణ పదోన్నతిపై డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేగా రాయచోటి రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆయనను అధికారికంగా రిలీవ్ చేశారు.తహసీల్దార్ ఎండి అలీ ఖాన్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ కార్యాలయంలో పట్నం లక్ష్మీనారాయణను అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు.



## చెన్నుపల్లి దళితుల భూ సమస్యలను
## పరిష్కరించాలని ఆర్డీవోకు ఫిర్యాదు

**కలసపాడు, జూన్ 30 ప్రభాతవార్త:**
ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు కలసపాడు మండలం చెన్నుపల్లి గ్రామ పొలంసర్వేనెంబర్లు 269.270.271.272.273.274.276 లో దాదాపు 36 కుటుంబాలకు 2014 లో డీకేటి పట్టాలు పాసుబుక్కులు మంజూరు చేసి ఆన్లైన్ నందు నమోదు చేయడం జరిగిందని వారికి కేటాయించిన భూములు లకు సబ్ డివిజన్ జరిపి సర్వే చేసి 36 మంది లబ్ధిదారులకు హద్దులు చూపించాలని గత సంవత్సరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగిందని బద్వేల్ ఇన్చార్జి సూర్యనారాయణ రెడ్డి ఆర్డిఓ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో కలసపాడు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు బాలరెడ్డి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాన్ సెక్రటరీ ముత్యాల ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



## బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

**పీలేరు, జూన్ 30 ప్రభాతవార్త:**
సమిష్టి కృషితో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం.. నవ సమాజానికి బాటలు వేద్దామని ఎంఈవోలు బాబునాయక్, పద్మావతి అన్నారు. మంగళవారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి చిన్నారికి విద్యహక్కు ప్రతి చిన్నారికి భవిష్యత్తుపై హక్కు ఉందని తెలిపారు. అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. బాలకార్మికులను ఎవరైనా పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా శిక్షార్హులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ జగదీష్, గ్రేట్ విజన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ హేమసుందరం. మండల లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులు గట్టప్ప, సీఆర్పీలు సుబ్రమణ్యంబాబు, ఏఎస్ఐ మాధవి, మురళీధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.